క్లుప్తంగా

చీపురుపల్లి సీఐగా ఉపేంద్రరావు


సీఐ ఉపేంద్రరావు

చీపురుపల్లి: స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా హెచ్.ఉపేంద్రరావును నియమిస్తూ విశాఖపట్నం రేంజ్ డీఐజీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజాం రూరల్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వస్తున్నారు. ఇంతవరకు ఇక్కడ సీఐగా పని చేసిన జి.సంజీవరావును విశాఖపట్నం రేంజ్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వాహన తనిఖీలు


వాహన తనిఖీలు చేస్తున్న డీఎస్పీ గోవిందరావు, పోలీస్ సిబ్బంది

వేపాడ: మండలంలోని సోంపురం జంక్షన్ వద్ద విజయనగరం సబ్ డివిజన్ డీఎస్పీ గోవిందరావు స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్.కోట నుంచి కొత్తవలస వైపు వెళ్లే ఆటోలు, కారులు, ద్విచక్రవాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం వల్లంపూడి పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. పెండింగ్ , కోర్టులో ఉన్న కేసులు, సాధారణ కేసుల వివరాలపై ఎస్‌ఐ రాజేష్‌ను ఆరా తీశారు.

వక్తృత్వ పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల, ఏపీజీవీబీ సిబ్బంది

వేపాడ: నిఘా అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'అవినీతి నిర్మూలన' అనే అంశంపై విద్యార్థులకు స్థానిక ఏపీజీవీబీ వారి ఆధ్వర్యంలో గురు వారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపాల్ కె.అప్పారావు, ఏపీజీవీ బీ బ్రాంచ్ మేనేజర్ జనార్దన్ బహుమతులు అందజేశారు. ఏపీజీవీబీ క్యాషియర్ చంద్రబాబునాయుడు, కళాశాల అధ్యాపకులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు చెక్


పూజలు చేసి బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు, ఎంపీటీసీ వెంకటలక్ష్మి

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలోని పిల్లా వీధిలో తాగునీటి సమస్యను పరిష్కరించామని జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు తెలిపారు. బోరు డ్రిల్లింగ్ పనులను ఎంపీటీసీ రాపాక వెంకటలక్ష్మి, గ్రామపెద్దలతో కలిసి పూజలు చేసి గురువారం ప్రారం భించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ. 1.20లక్షలతో హ్యాండ్‌బోరు ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. వార్డు సభ్యులతో పాటు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైద్యపరికరాల పంపిణీ


ఏఎన్‌ఎంలకు వైద్య పరికరాలు అందజేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు

వేపాడ: స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని 13 సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలకు ధర్మామీటర్లు, పల్స్‌మీటర్లను ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో గురువారం పంపిణీ చేశారు. సుస్థిర వ్యవసాయ కేంద్రం, హరిత ఎఫ్‌పీఓ, గిరిజన ఎఫ్‌పీసీ సంస్థలు వీటిని సమకూర్చాయి. వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కో-ఆర్డినేటర్ వెంకటరావు, సీఎస్‌ఏ, ఆర్‌వైఎస్‌ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు


కషాయాల తయారీపై అవగాహనకల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

మెంటాడ (గజపతినగరం రూరల్): పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయమే అన్ని విధాలా మేలని గజపతినగ రం ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జి సత్యవతి అన్నారు. మండలంలోని పిడిశీల గ్రామంలో రైతులకు పలు కషాయాల తయారీపై గురువారం అవగాహన కల్పించారు. వరి పంటను ఆశించే తెగుళ్ల నివారణకు పిచికారీ చేయాల్సిన కషాయాలు, చేనుకు అందించాల్సిన జీవామృతాల గురించి వివరించారు. సర్పంచ్ పాండ్రంకి మాధవి, నాయకులు పి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం


గుర్ల: కోటగండ్రేడులో వృద్ధుడికి కళ్లద్దాలు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు


దత్తిరాజేరు: కె.కృష్ణాపురంలో వృద్ధుడికి కళ్లద్దాలు పెడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, చిత్రంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరస య్య, కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఇతర ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా సచివాలయాల పరిధిలో గత నెల 30వ తేదీన ప్రారంభమైన వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. చీపురుపల్లి, గజపతినగం, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో గురువారం నిర్వహించిన వైద్యశిబిరాలను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు సందర్శించారు. శిబిరాల్లో వైద్యసేవలు, ఓపీ నమోదును పరిశీలించారు. అవసరమైన వారికి మందులు, వృద్ధులకు కళ్లద్దాలు అందజేశారు. పలు శిబిరాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


వేపాడ: పాటూరులో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు


చీపురుపల్లిరూరల్(గరివిడి): కొండపాలెం శిబిరంలో అందిస్తున్న వైద్యసేవలపై వైద్యసిబ్బందిని ఆరా తీస్తున్న జెడ్పీ చైర్మన్


చీపురుపల్లిరూరల్: జి.ములగాంలో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ,జెడ్పీటీసీ శిరీష


గజపతినగరం: గజపతినగరం సచివాలయం -1లో మహిళకు మందుల కిట్ అందజేస్తున్న జెడ్పీటీసీ తవుడు


జామి: అలమండలోని శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు


గంట్యాడ: నరవలో బాలికకు కళ్లద్దాలు పెడుతున్న ఎంపీపీ హైమావతి


కొత్తవలస: నిమ్మలపాలెంలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ గోపెమ్మ,అధికారులు


బొండపల్లి: ఎం.కొత్తవలసలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు,అధికారులు


గజపతినగరం: గజపతినగరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య


దత్తిరాజేరు: ఇంగిలాపల్లిలో ఆర్బీకే భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరయ్య, ఎంపీ బెల్లాన

దత్తిరాజేరు: ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యం ఇస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఇంగిలాపల్లి గ్రామంలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే స్థానిక, మండల ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి చేకూర్చిన లబ్ధిని వివరించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సీసీ కాలువలు, రోడ్లు నిర్మించాలని, తాగునీటి, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరారు. మూడు నెలల్లో అన్ని పనులూ చేయిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

ఆర్బీకే భవనం ప్రారంభం

ఇంగిలాపల్లిలో రూ.21.08 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే) భవనాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్ గురువారం ప్రారంభించారు. వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి భర్త శ్రీనివాసరావు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, జిల్లా నాయకులు కడుబండి రమేష్‌నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దన్నాన త్రినాథరావు, తహసీల్దార్ రమేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కడుబండి

వేపాడ: పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలం తా ఆశీర్వదించాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. కొండగంగుబూడి సచివాలయం పరిధి ఎస్.కోట సీతారాంపురం, తదితర శివారు గ్రామాల్లో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగ్గుబాబు, పార్టీ పంచాయతీరాజ్ జోనల్ ఇన్‌చార్జి సత్యనారాయణ, నాయకులు ఉగ్గిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.


వేపాడ: ఎస్.కోట సీతారాంపురంలో మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

మరుగుదొడ్ల పునర్నిర్మాణానికి పరిశీలన


శిథిలమైన సులబ్ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న శారద కర్మాగార ప్రతినిధులు, సర్పంచ్ రామస్వామి

కొత్తవలస: స్థానిక మూడు రోడ్ల జంక్షన్‌కు సమీపంలోని ప్రభుత్వ సులబ్ కాంప్లెక్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఈసామాజిక మరుగుదొడ్ల పునర్నిర్మాణానికి మండలంలోని శారద మెటల్స్ అండ్ ఎల్లోయిస్ కర్మాగార యాజమాన్యం ముందుకు వచ్చింది. కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి ఆధ్వర్యంలో కర్మాగార ప్రతినిధులు సన్యాసిరావు, జి.శంకరరావు సులబ్ కాంప్లెక్స్‌ను గురువారం పరిశీలించారు. కాంప్లెక్స్ పునర్నిర్మాణానికి ఎంత నిధులు అవసరమవుతాయో అంచనాలు వేసి త్వరలోనే పనులను ప్రారంభిస్తామని కర్మాగార ప్రతినిధులు తెలిపారు.

అభివృద్ధి పనులపై చర్చ

కొత్తవలస: స్థానిక మేజర్ పంచాయతీలోని సచివాలయం-4 పరిధిలో సర్పంచ్ మచ్చ ఎర్రా రామస్వామి అధ్యక్షతను గురువారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. పలు శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖల వారీగా చేపట్టనున్న అభివృద్ధి పనులను వివరించారు.వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఇంటింట కుళాయిల ట్రయల్ రన్


కుళాయిల ద్వారా నీటి సరఫరాను పరిశీలిస్తున్న డీఈ గోవిందరావు

గుర్ల: మండలంలోని జమ్ము గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులను ప్రభు త్వం పూర్తి చేసింది. ఈ కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా ట్రయల్ రన్‌ను గురువారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆర్‌డ బ్ల్యూఎస్ డీఈ యడ్ల గోవింద రావు పరిశీలించారు. ప్రతీ ఇంటికి తాగునీరు సక్రమంగా సరఫరా అవుతోందని, పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసి మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో తాగునీరు అందజేస్తామని డీఈ చెప్పారు. సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు జమ్ము రామ్మూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

మండల సర్వసభ్య సమావేశం

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతన శుక్రవారం ఉదయం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం గురువారం తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఈ సమావేశానికి అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు హాజరు కావాలని కోరారు.

మరుపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

మెంటాడ(గజపతినగరం రూరల్): గజపతినగరం మండలంలోని మరుపల్లిలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరస య్య ఆధ్వర్యంలో శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిశోర్‌కుమార్ గురువారం తెలిపారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా కార్యక్రమం ఉంటుందని, మండ ల అధికారులు, సంబంధిత సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

పురిటిపెంటలో ఆరోగ్య సురక్ష శిబిరం

గజపతినగరం: 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పురిటిపెంట గ్రామ సచి వాల యం-2లో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిశోర్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయం పరిధిలోని ప్రజలు శిబిరం వద్దకు వచ్చి అక్కడ వైద్యులు అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.

కార్యకర్తలే పార్టీకి బలం

- వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య


మాట్లాడుతున్న ఎంపీ చంద్రశేఖర్, వేదికపై ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే వెయ్యి ఏనుగుల బలం అని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. కోమటిపల్లి లోని కేవీఎస్ కల్యాణ మండపంలో మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈనెల 11 నుంచి నిర్వహించనున్న 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కా ర్యక్రమంపై పార్టీశ్రేణులకు ఎంపీ, ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 11వ తేదీ నుంచి 45 రోజుల పాటు 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం మండలంలో నిర్వహించాలని చెప్పారు. ఎంపీపీ, జెడ్పీటీ సీ, పార్టీ మండల అధ్యక్షుడు, జేసీఎస్ కన్వీనర్లు, ముఖ్య నాయకు లు రోజుకో గ్రామంలో పర్యటించాలని సూచించారు. గ్రామాల్లో స్థానిక పెద్దలతో కలిసి పార్టీ జెండా ఎగురవేయాలని, నాయకు లంతా సహపంక్తి భోజనం చేసి, రాత్రి అక్కడే బస చేయాలని అన్నారు. మరుసటి రోజు ఉదయాన్నే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఇటీవల పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన రాపాక కృష్ణమూర్తిని, పూర్వ అధ్యక్షుడు కడుబండి రమేష్‌నాయుడుని ఎంపీ,ఎమ్మెల్యే సత్కరించారు. టెలీకాం బోర్డ్ మెంబర్ దత్తి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో సేవలు చేరువ


సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు చేరువయ్యాయని ఎమ్మెల్యే కడుబం డి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పాటూరులో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ వె ల్‌నెస్ కేంద్రం భవనాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ సీఎం జగన్ సచివా లయ వ్యవస్థను ఏర్పాటు చేసి మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారన్నారు. సచివాలయాల ద్వారా పారదర్శకంగా, రూపాయి అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సేవలు ప్రజలకు గ్రామాల్లోనే అందుతున్నాయని చెప్పారు. రైతులు గతంలో విత్తనాలు,ఎరువుల కోసం మండల కేంద్రాల్లోని వ్యవసా య కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేదని, కానీ నేడు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వారి ఊళ్లలోనే అందిస్తున్నామని తెలిపారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా అర్హులను జల్లెడ పట్టి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలకు గ్రామాల్లో నిరంతరం మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తోందన్నారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు తైనాల విజయకుమార్, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, కొత్తవలస ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం.కస్తూరి, సర్పంచ్‌లు కొట్యాడ వెంకటలక్ష్మి, దివదారి లక్ష్మి, కనకరాజు, ఎంపీటీసీ ద్వారాపూడి మంగమ్మ సచివాలయ కన్వీనర్ ద్వారపూడి గంగునాయుడు, మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఏఈ మహ్మద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయినికి సన్మానం


ఉపాధ్యాయిని లక్ష్మిని సన్మానిస్తున్న యూటీఎఫ్ సంఘం సభ్యులు

కొత్తవలస: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ముసిరాం ప్రాథమిక పాఠశాలలో మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇటీవల జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్న గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల టీచర్ డి.లక్ష్మిని సన్మానించారు. మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శులు సీహెచ్.విజయనిర్మల, జి.విజయగౌరి, సంఘ సభ్యులు జి.వెంకటనాయుడు,వి.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను సంరక్షిద్దాం


జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ఎఫ్‌ఎస్‌ఓ రాజు

గజపతినగరం: ప్రతి ఒక్కరూ వన్యప్రాణుల సంరక్షణ తమ బాధ్యతగా భావించాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.వి.ఎన్.రాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అంటే..కేవలం మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ఒక్కటే కాదని, వన్యప్రాణులను రక్షించడం కూడా పర్యావరణ పరిరక్షణ కిందకే వస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్స్ రావాడ సత్యనారాయణ ప్రకాష్‌రావు పట్నాయక్, ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్.వి. సన్యాసిరావు, ఎఫ్‌ఎస్‌ఓలు బి.వెంకటి, ఎస్.రామకృష్ణ, వై.కేశవ నారాయణ, ఎఫ్‌బీఓలు ఎస్.ఎస్.బాబూరావు, యు.సమత, ఏబీఓలు పి.రిషికేష్, ఆర్.స్వామినాయుడు, ఎం.ప్రసాదరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిద్దాం..

- వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి చేసిన మేలును క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేద్దామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట, ఎల్.కోట మండలాల వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం స్థానిక శివరామరాజుపేట రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్ర మంపై నాయకులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈనెల 11న 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం ప్రారంభించి, ప్రతీ సచివాలయంలో రెండు రోజుల పాటు నవంబర్ 11 వరకు అన్ని సచివాలయాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోజుకో సచివాలయం పరిధిలో పల్లె నిద్ర చేసి, మర్నాడు ఉదయం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, ఇంటింట ప్రచారం చేయాలని చెప్పారు. సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించడంతో పాటు గ్రామాల్లో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో సీఎం జగన్ తీసుకువచ్చిన సంస్కరణలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. మాజీ ఎమ్మెల్యే హైమావతి, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరాము నాయుడు, ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఎస్.కోట, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, గుమ్మడి సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ వాకాడ సతీష్, యడ్ల కిశోర్, వైస్ ఎంపీపీలు పినిశెట్టి వెంకటరమణ, ఆవాల శ్యామల, ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పలు గ్రామాల సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, వలంటీర్లు, సోషల్‌మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.